
కాప్రా ఆదిత్యనగర్ విజయా హైస్కూల్ పోలింగ్‌స్టేషన్‌లో ఓటు వేసేందుకు ఓటర్లతో కలిసి క్యూలో నిలబడిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి


ఘట్‌కేసర్ మండలం ఎదులాబాద్‌లోని పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న రాచకొండ సీపీ డాక్టర్ తరుణ్ జోషి


వెంకటాపురం డివిజన్ ఇందిరానగర్‌లో పోలింగ్ స్లిప్‌ల పంపిణీని పర్యవేక్షిస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

# ప్రశాంతంగా పార్లమెంట్ ఎన్నికలు

- మేడ్చల్‌లో ఓటింగ్ సరళిని పరిశీలించిన బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి
- నియోజకవర్గంలో 5 గంటల వరకు 52.12 శాతం పోలింగ్
- ఓటేసిన రాగిడి లక్ష్మారెడ్డి, ఈటల రాజేందర్, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి, జడ్పీ చైర్మన్ శరత్‌చంద్రారెడ్డి
- సమస్యాత్మక కేంద్రాలను పరిశీలించిన రాచకొండ సీపీ తరుణ్‌జోసి


మేడ్చల్‌లో పోలింగ్ సరళిని తెలుసుకుంటున్న ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, బీఆర్‌ఎస్ మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి

మేడ్చల్ జోన్ బృందం : మేడ్చల్ నియోజకవర్గ వ్యాప్తంగా పార్లమెంట్ ఎన్నికలు సోమవారం ప్రశాంతంగా జరిగాయి. మేడ్చల్, శామీర్‌పేట, మూడుచింతపల్లి, కీసర, ఘట్‌కేసర్ మండలాలతోపాటు ఏడు మున్సిపాలిటీలు, మూడు కార్పొరేషన్లలో ప్రజలు ఓటు హక్కును వినియోగించుకున్నారు. మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గంలోని పట్టణాలు, గ్రామీణ ప్రాంతాలు మిశ్రమంగా ఉండటంతో మిగితా నియోజకవర్గాల కంటే మేడ్చల్‌లో ఎక్కువ పోలింగ్ శాతం నమోదైంది. నగర ఓటర్ల కన్నా గ్రామీణ ఓటర్లు చురుకుగా పోలింగ్‌లో పాల్గొన్నట్టు తెలుస్తున్నది. ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభం కాగా ఓటర్లు రావడం ప్రారంభమైంది. 11 గంటల వరకు పోలింగ్ శాతం 17.84గా నమోదైంది. ఆ తర్వాత భారీగా ఓటర్లు తరలిరావడంతో మధ్యాహ్నం ఒంటి గంట వరకు పోలింగ్ శాతం 34.9 శాతానికి చేరుకున్నది. 3 నుంచి 5 గంటల మధ్య పోలింగ్ 52.12 శాతానికి చేరుకుంది. కొత్తగా ఓటు హక్కు పొందిన వారు ఉత్సాహంగా పోలింగ్ కేంద్రానికి వచ్చి ఓటు హక్కును వినియోగించుకున్నారు.

మేడ్చల్ పట్టణంలో ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డితో కలిసి పర్యటించారు. ఓటింగ్ సరళిని నేతలను అడిగి తెలుసుకున్నారు.

బీజేపీ ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ పూడూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కేంద్రంలో కుటుంబ సమేతంగా ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఘట్‌కేసర్ మండలం ప్రతాపసింగారం గ్రామంలో జడ్పీచైర్మన్ మలిపెద్ది శరత్ చంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి ఓటు వేశారు. ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఎదులాబాద్‌లో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను రాచకొండ సీపీ తరుణ్ జోషి పరిశీలించారు. ఆయన వెంట డీసీపీ పద్మజ, ఏసీపీ చక్రపాణి, ఘట్‌కేసర్ సీఐ సైదులు ఉన్నారు. శామీర్‌పేట మండలంలోని పోలింగ్ కేంద్రాలను ఎన్నికల పరిశీలకురాలు ప్రియాంకా శుక్లా ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఓటింగ్ సరళిని తెలుసుకున్నారు.

నియోజకవర్గ వ్యాప్తంగా పోలింగ్ కేంద్రాల వద్ద పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. 144 సెక్షన్‌ను విధించడంతో ఎక్కడా అవాంఛనీయ ఘటనలు జరుగలేదు. మేడ్చల్ మండలంలోని ఓ గ్రామంలో బీఎల్‌వోలను పోలింగ్ కేంద్రానికి దూరంగా పెట్టడంపై అసంతృప్తికి గురయ్యారు. తమకు ఎలాంటి సౌకర్యాలను కల్పించకుండా పోలింగ్ కేంద్రానికి దూరంగా పంపించడంతో ఇబ్బంది పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.


కీసర సెరినిటి పాఠశాలలో ఓటు వేసేందుకు పెద్ద ఎత్తున బారులు తీరిన ఓటర్లు

### మల్కాజిగిరి, అల్వాల్ సర్కిళ్ల పరిధిలో..

మల్కాజిగిరి : పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా సోమవారం మల్కాజిగిరి, అల్వాల్ సర్కిళ్ల పరిధిలో ఉదయం ఏడు గంటల నుంచే ప్రజలు ఓట్లు వేయడానికి బారులు తీరారు. బోయిన్‌పల్లిలోని సెయింట్ రీటా హైస్కూల్‌లో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి, అల్వాల్‌లో కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కనకారెడ్డి సతీమణి ప్రమీల, వెంకటాపురం డివిజన్‌లో కార్పొరేటర్ సబితాకిశోర్ దంపతులు, నేరేడ్‌మెట్ డివిజన్‌లో కార్పొరేటర్ మీనాఉపేందర్ రెడ్డి తదితరులు ఓటు వేశారు. మల్కాజిగిరి ఆర్‌కే నగర్‌లోని నేషనల్ హైస్కూల్‌లో, మచ్చ బొల్లారం డివిజన్ వీబీఆర్ గార్డెన్ పోలింగ్ బూత్‌లో ఉదయం ఈవీఎం మొరాయించింది. వెంటనే ఈసీఐఎల్ అధికారులు ఈవీఎంను సరిచేశారు. పోలింగ్ బూత్‌లను మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి, ఎన్నికల అధికారులు రాజు, శ్రీనివాస్‌రెడ్డి పర్యవేక్షించారు.


బోయిన్‌పల్లిలోని పెద్ద తోకట్ట సెయింట్ రీటా హైస్కూల్‌లోని పోలింగ్ బూత్‌లో ఓటు వేసిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి


చర్లపల్లి డివిజన్ కుషాయిగూడ ప్రగతి స్కూల్‌లో ఓటు వేసిన కార్పొరేటర్ బొంతు శ్రీదేవి, గ్రేటర్ మాజీ మేయర్ బొంతు రామ్మోహన్


కాప్రా తాసీల్దార్ కార్యాలయం పోలింగ్ కేంద్రంలో ఓటు వేసేందుకు తరలివచ్చిన ప్రజలు

## కాప్రాలో బారులు తీరిన ఓటర్లు..

కాప్రా, మే 13 : మల్కాజిగిరి లోక్‌సభ నియోజకవర్గంలోని ఉప్పల్ అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో సోమవారం ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. ఉప్పల్, కాప్రా సర్కిళ్ల పరిధిలో 407 పోలింగ్‌స్టేషన్లలో ఉదయం 7 గంటల నుంచే ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు బారులు తీరారు. ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కాప్రా ఆదిత్యనగర్ విజయ హైస్కూల్‌లో ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఓటర్లతో పాటు క్యూలో నిలబడి ఓటు వేయడం విశేషం. కాప్రా కార్పొరేటర్ స్వర్ణరాజు దంపతులు కందిగూడలో ఓటు వేశారు. అయితే సాయిబాబానగర్, ఎల్లారెడ్డిగూడ, హెచ్‌బీకాలనీ మంగాపురం తదితర ప్రాంతాల్లో వృద్ధులు, వికలాంగుల కోసం వీల్ చెయిర్లు కనిపించలేదు. కాప్రా జడ్పీ హైస్కూల్‌లో వీల్ చెయిర్ ఉన్నప్పటికీ సహాయకులను ఏర్పాటు చేయకపోవడంతో ఓటర్లే తీసుకెళ్లారు. పోలీసు యంత్రాంగం పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసింది.

### ఓటు వేసిన మల్కాజిగిరి బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి

మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్‌ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి హబ్సిగూడ డివిజన్ శ్రీ సాయి పబ్లిక్ స్కూల్‌లో ఆయన సతీమణి రాగిడి రజిని, కుమార్తె డాక్టర్ మౌనిక రెడ్డితో కలిసి ఓటు హక్కు వినియోగించుకున్నారు. అనంతరం ఉప్పల్ ఎమ్మెల్యే బండారితో కలిసి డివిజన్‌లోని పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికలను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాలుగు నెలల కాంగ్రెస్ పాలనపై ప్రజలు విరక్తితో ఉన్నారని, మళ్లీ బీఆర్‌ఎస్ రావాలని, కేసీఆర్ నాయకత్వాన్ని ఆశిస్తున్నారని అన్నారు.

- చిలుకానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్‌ముదిరాజ్ కుటుంబ సమేతంగా 368 పోలింగ్‌కేంద్రంలో ఓటు హక్కు వినియోగించుకున్నారు. అనంతరం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డితో కలిసి పోలింగ్ బూత్‌లను పర్యవేక్షించారు. ప్రజలు కేసీఆర్ పాలన కోరుకుంటున్నారని అన్నారు.


ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డితో కలిసి ఓటు వేసినట్లు వేలు చూపుతున్న చిలుకానగర్ కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీణ్‌ముదిరాజ్


ఏఎస్‌రావునగర్ డివిజన్ కమలానగర్‌లో ఓటు హక్కు వినియోగించుకున్న బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు కొత్త రామారావు, డివిజన్ అధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి


పూడూరులో కుటుంబసమేతంగా ఓటు హక్కును వినియోగించుకున్న బీజేపీ మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్


నేరేడ్‌మెట్ డిఫెన్స్ కాలనీలో ఓటు హక్కు వినియోగించుకున్న కార్పొరేటర్ మీనాఉపేందర్‌రెడ్డి


గౌతంనగర్‌లో ఓటు వేసిన కార్పొరేటర్ మేకల సునీతారాముయాదవ్


అల్వాల్‌లో ఓటు వేసిన కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్‌రెడ్డి కుటుంబసభ్యులు


శామీర్‌పేటలోని పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న ఎన్నికల పరిశీలన అధికారి డాక్టర్ ప్రియాంకా శుక్లా


ఘట్‌కేసర్ మండలం ప్రతాపసింగారంలో ఓటేసిన జడ్పీ చైర్మన్ ఎం. శరత్‌చంద్రారెడ్డి


అన్నోజిగూడలో ఓటేసిన పోచారం మున్సిపల్ చైర్మన్ బి.కొండల్‌రెడ్డి


పీర్జాదిగూడలో ఓటు హక్కును వినియోగించుకున్న మేయర్ జక్క వెంకట్‌రెడ్డి, కార్పొరేటర్లు, నాయకులు


కుటుంబసభ్యులతో కలిసి ఓటేసిన దమ్మాయిగూడ మున్సిపల్ చైర్‌పర్సన్ ప్రణీతాశ్రీకాంత్‌గౌడ్


ఓటు వేసిన నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి


నాచారం సెయింట్‌పీటర్స్ స్కూల్‌లో ఓటు వేసిన కార్పొరేటర్ శాంతిసాయిజెన్‌శేఖర్ దంపతులు


వెంకటాపురం డివిజన్‌లో ఓటు వేసిన కార్పొరేటర్ సబితాకిశోర్ దంపతులు


జవహర్‌నగర్‌లో ఓటు వేసిన మాజీ మేయర్ దంపతులు

## ఓటేసిన వృద్ధులు


వినాయక్‌నగర్‌లో వృద్ధుడిని వీల్‌చైర్‌లో ఓటు వేసేందుకు తీసుకువస్తున్న సహాయకురాలు


వెంకటాపురం డివిజన్ ఆర్టీసీ కాలనీలో ఓటు వేయడానికి వీల్‌చైర్‌లో వస్తున్న వృద్ధ దంపతులు


కాప్రా జడ్పీ హైస్కూల్ కేంద్రంలో సహాయకులు లేకపోవడంతో వృద్ధులను వీల్‌చెయిర్‌లో తీసుకెళ్తున్న ఓటర్లు


కాప్రా కందిగూడ పోలింగ్‌స్టేషన్‌లో ఓటు వేసిన కార్పొరేటర్ స్వర్ణరాజు దంపతులు


కుషాయిగూడలో ఓటు వేసిన కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీషాసోమశేఖర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ నాయకుడు సోమశేఖర్‌రెడ్డి


మల్లాపూర్ జడ్పీ హైస్కూల్‌లో ఓటు వేసిన కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి


మీర్‌పేట్ హెచ్‌బీకాలనీ డివిజన్ వార్డు కార్యాలయంలో ఓటు వేసేందుకు క్యూలో నిలబడిన ఓటర్లు


నాగారంలో ఓటు వేసేందుకు క్యూలో నిలబడిన ఓటర్లు, పోలింగ్ సిబ్బందితో మాట్లాడుతున్న కమిషనర్ రాజేందర్‌కుమార్


జవహర్‌నగర్‌లో ఓటు వేయడానికి పోలింగ్ కేంద్రానికి వెళ్తున్న దివ్యాంగుడు


బోడుప్పల్‌లో ఓటర్లకు స్లిప్పులు అందజేస్తున్న మేయర్ బుచ్చిరెడ్డి, నాయకులు మంద సంజీవరెడ్డి, తదితరులు


తిరుమలనగర్ జడ్పీ హైస్కూల్‌లో ఓటు వేసిన కార్పొరేటర్ ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్‌రెడ్డి


మొదటిసారి ఓటు హక్కు వినియోగించుకున్న యువతి

## సీబీఎస్‌ఈ ఫలితాల్లో హెచ్‌పీఎస్ విద్యార్థుల ప్రతిభ

కాప్రా, మే 13 : సీబీఎస్‌ఈ విడుదల చేసిన 2023-24 విద్యా సంవత్సరం 10వ తరగతి, 12వ తరగతి పరీక్షా ఫలితాల్లో రామంతాపూర్‌లోని 'ది హైదరాబాద్ పబ్లిక్ స్కూల్' విద్యార్థులు సత్తా చాటారు. నూరు శాతం ఉత్తీర్ణత సాధించి విజయఢంకా మోగించారు. 12వ తరగతి సైన్స్ విభాగంలో కుందనిక 96శాతం మార్కులు సాధించి మొదటి స్థానంలో నిలిచింది. కామర్స్ విభాగం నుంచి ఆశిక వివేక్ 95శాతం మార్కులతో రెండో స్థానంలో నిలిచింది. 12వ తరగతిలో 60శాతం విద్యార్థులు ప్రథమశ్రేణిలో ఉత్తీర్ణత సాధించారు. టెన్త్ పాఠశాల స్థాయిలో అనన్య,వాగ్మే 98శాతం మార్కులు సాధించి ప్రథమ స్థానం పొందారు. డి. పూజిత 97శాతంతో ద్వితీయస్థానం సాధించారు. ప్రాచార్యులు డాక్టర్ సల్లారం నరసింహారెడ్డి విద్యార్థులను అభినందించారు.

## విద్యార్థి అదృశ్యం


రమేశ్(ఫైల్)

మేడ్చల్, మే 13 : మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో సోమవారం ఓ విద్యార్థి అదృశ్యమయ్యాడు. పోలీసుల కథనం ప్రకారం.. నిజామాబాద్ జిల్లా కమ్మర్‌పల్లికి చెందిన సదుల నర్సమ్మ, నర్సింహ కుటుంబం మేడ్చల్ మండలం గౌడవెల్లిలో నివాసం ఉంటున్నది. వారికి ఇద్దరు కొడుకులు ఉన్నారు. చిన్న కొడుకు రమేశ్(15) చదువుకుంటున్నాడు. ఈనెల 10న ఉదయం 7.30 గంటలకు తల్లిదండ్రులు, అన్న అశోక్ పనికి వెళ్లగా రమేశ్ ఇంటి వద్దనే ఉన్నాడు. సాయంత్రం 5 గంటలకు వారు తిరిగి వచ్చి చూడగా రమేశ్ కన్పించలేదు. పరిసర ప్రాంతాల్లో వెతికినా ఆచూకీ తెలియకపోవడంతో కుటుంబసభ్యులు సోమవారం మేడ్చల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసినట్టు ఎస్‌ఐ మురళీధర్ తెలిపారు.


**IN THE COURT OF HONBLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE-Cum-IV ADDITIONAL METROPOLITAN MAGISTRATE MEDCHAL-MALKAJGIRI DISTRICT At L B NAGAR**

**O.S.No. 184 OF 2024**

Between:
**G. BHOGESWARA PRASAD & OTHERS ...Plaintiffs 1 to 3**
**And**
**THE TAHSILDAR UPPAL MANDAL & ALL CONCERNED ...Defendants 1&2**

**To All Concerned**

That the above-named plaintiffs are filed the above suit for declaration to declare them as Class-1 Legal Heirs of deceased LateG. HEMALATHA who died intestate Dated 16.05.2009 Against you and another, said suit is posted on 05.06.2024 for objections. If any person or persons is /are having any objections may appear before the Hon'ble Court on dtd 05-06-2024 at 10:30 AM. Either in person or through an Advocate. Failing which the matter will be decided as per law in your Absence.

**SCHEDULE OF PROPERTY:**All that the piece and parcel of Southern part of Plot no. 32, in survey no. 130, admeasuring 150 Sq. yards or 125.4 Sq. meters, Situated at Block no.3, Samathapuri colony, Nagole village, Uppal mandal,( Then L.B. Nagar municipality), Medchal-Malkajgiri District (then Rangareddy Dist) under SRO Uppal and bounded by: North: Northern part of Plot No. 32, South:Plot no 33, East: 30' wide Road, West: Plot No 37

//By Order of the Court//

Advocate on record of the suit:
**Sd/- Y BHARATH, Advocate.**
H.No. 2-81/59/43
Dwarakanagar Phase 1, Chengicherla, Hyderabad 500098, Ph:9618214652, Email: ybharath716@gmail.com

Dated 12-05-2024